**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:141 | మంగళవారం డిసెంబర్ 16 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దిల్లీలో తీవ్ర పొగమంచు



### ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో జాప్యం

దిల్లీలో తీవ్రమైన పొగమంచు కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటన లో జాప్యం నెలకొంది. జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన కు సోమవారం ఉదయం 8.30 గంటలకు ప్రధాని మోదీ బయల్దేరాల్సి ఉంది. అయితే దిల్లీ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో ప్రధాని విమానం ఆలస్యమయినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పేజి 2లో ▶

## దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు

ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది . ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. పేజి 2లో ▶



## గంగమ్మ నెత్తిన 'కనిపించని శత్రువు'.. భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!



2లో

## తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు




2లో

## తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు: చంద్రబాబు

**తెలుగుజాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి ఆయనే అని పేర్కొన్నారు.**
**విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ సంస్మరణ దినం నిర్వహించారు.**

విజయవాడ: తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ సంస్మరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. " తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు.58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు.నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి" అని చంద్రబాబు అన్నారు.



## హయత్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

ఎంబీబీఎస్ విద్యార్థిని మృతి..
తండ్రికి తీవ్రగాయాలు




హైదరాబాద్: నగరంలోని హయత్‌నగర్ పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య మృతిచెందారు. 2లో

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తా: కవిత



2లో

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పవన్ తరపున కంప్యూటర్లను అందజేసిన అధికారులు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.
- ఆయన తన సొంత నిధులతో చిలకలూరిపేటలోని శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు మరియు అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు.
- పవన్ కల్యాణ్ తరపున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు ఈ సామాగ్రిని పాఠశాల యాజమాన్యానికి అందించారు.

2లో

## దిల్లీలో మంత్రి లోకేశ్ పర్యటన.. కేంద్రమంత్రి జయంత్ చౌదరితో భేటీ



దిల్లీ: ఏపీ మంత్రి నారా లోకేశ్ దిల్లీ పర్యటన కొనసాగుతోంది. కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్‌లతోనూ ఆయన సమావేశం కానున్నారు. విద్య, ఐటీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించనున్నారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని



2లో



2లో

## గాయకుడు బాలు అందరివాడు

మన తెలుగవాడు కావడం గర్వకారణం
స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

## నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



2లో

## గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర: సీతక్క



హైదరాబాద్: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ‘ వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్’ గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.

## సీనియర్ న్యాయవాదిని బెదిరించి.. రూ.72 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



బద్వేలు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా బద్వేలుకు చెందిన ఓ సీనియర్ న్యాయవాదిపై సైబర్ నేరగాళ్లు వలవిసిరారు. మానవ అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదైందని భయపెట్టి ఏకంగా రూ.72 లక్షలు విడతల వారీగా ఖాతాకు జమ చేయించుకున్నారు. సోమవారం పట్టణ సీఐ లింగప్ప వివరాల మేరకు.. సీనియర్ న్యాయవాదికి సైబర్ నేరగాళ్లు సెప్టెంబరు నెలలో చరవాణికి ఫోను చేశారు. మానవ అక్రమ రవాణా చేశావని, రూ.లక్షల రూపాయలు లావాదేవీలు జరిగాయంటూ బెదిరించారు. నీ సిమ్ కార్డులు బ్లాక్ చేసి డిజిటల్ అరెస్ట్ చేస్తామంటూ సెప్టెంబరు 8 నుంచి సైబర్ నేరగాళ్ల ముఠా సభ్యులు నవంబర్ 8 వరకు చరవాణి ద్వారా వేధించారు. ఈ కేసు నుంచి బయటపడాలంటే రూ.72 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భయపడిన సీనియర్ న్యాయవాది తన పరువు ఎక్కడ పోతుందోనని వారు చెప్పిన ఖాతాలకు ఫోన్ పే ద్వారా ఏడు విడతలుగా నగదును జమ చేశారు. ఇటీవల జిల్లాకు చెందిన ఓ శాసన సభ్యుడు, ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు ఈ తరహాలోనే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని డబ్బు పోగొట్టుకున్న ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో చేయని తప్పునకు సైబర్ నేరగాళ్లు తనను కూడా మోసం చేశారని భావించి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన ముసాయిదాపై భారత రాష్ట్ర సమితి అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొత్త డివిజన్ల ఏర్పాటు, వార్డుల విభజన ముసాయిదాలో లోపాలు ఉన్నాయంటూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో పలువురు పార్టీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి.. కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్ల పునర్విభజనలో తప్పిదాలను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా చేశారని విమర్శించారు. డివిజన్ల పునర్విభజనలో తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పు అని అన్నారు.

## నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

నరసాపురం: నరసాపురం- చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. నరసాపురం స్టేషన్ నుంచి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి, ఇతర అధికారులు పాల్గొన్నారు. చెన్నై సెంట్రల్–విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే ‘వందేభారత్’ రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 11.40కి చేరుతోంది. ఇకపై ఈ రైలు గుడివాడ, భీమవరం మీదుగా నరసాపురం వరకు సర్వీసులందించనుంది.

## తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

మొదటి పేజీ తరువాయి

**సౌకర్యాలపై భక్తులతో ఆరా**

తిరుమల, తిరుమలలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో ఛైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా ఆంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

## హయత్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఐశ్వర్య, పాండును ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం పాండును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐశ్వర్య మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి



చిలకలూరిపేట: విద్యార్థులకు ఇచ్చిన మాటను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. సొంత నిధులతో చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు, అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు. పవన్ తరఫున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్లు, పుస్తకాలను అందజేశారు. ఈ నెల 5న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలకు కంప్యూటర్లు, గ్రంథాలయానికి పుస్తకాలు ఇస్తానని పవన్ మాట ఇచ్చారు. పది రోజుల్లోనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. దీనిపై విద్యార్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గాయకుడు బాలు అందరివాడు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (ఎస్పీ చరణ్) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## దిల్లీలో తీవ్ర పొగమంచు

మొదటి పేజీ తరువాయి

పలు విమాన సర్వీసుల్లో అంతరాయం..

మరోవైపు పొగమంచు కారణంగా దిల్లీ విమానాశ్రయం నుంచి వెళ్లే పలు విమాన సర్వీసుల్లో ఆలస్యం నెలకొన్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి. ఆలస్యం వల్ల కలిగిన అసౌకర్యానికి ప్రయాణికులకు క్షమాపణలు తెలిపాయి. ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామన్నాయి.

## దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

**సామాన్యులకు ‘న్యాయం’ భారం కారాదు**

దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## గంగమ్మ నెత్తిన ‘కనిపించని శత్రువు’.. భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!

మొదటి పేజీ తరువాయి

హిమాలయ శిఖరంపై కొన్ని దశాబ్దాల క్రితం సమాధైన ఓ ‘అణు రహస్యం’ మళ్లీ భయాన్ని రేకెత్తిస్తోంది. నందా దేవి పర్వత శిఖరాన 60 ఏళ్ల క్రితం వదిలేసి వెళ్లిపోయిన అణు ధార్మిక పరికరం.. గంగా నది కి ముప్పుగా మారింది. దీనిపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన పోస్ట్‌తో ఈ విషయం తెరపైకి వచ్చింది. ఇంతకీ ఏంటా రహస్యం ? ఎందుకీ ఆందోళన..?

**చైనాపై నిఘా కోసం..**

1960ల్లో ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో చైనా ప్రారంభించిన అణు కార్యక్రమంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో డ్రాగన్‌పై నిఘా పెట్టేందుకు అమెరికా సీఐఏ, భారత ఇంటెలిజెన్స్ బ్యూరో ఓ కోవర్ట్ మిషన్‌ను చేపట్టాయి. అందులో భాగంగా భారత్‌లో రెండో అత్యంత ఎత్తయిన నందా దేవి శిఖరంపై అణు ధార్మికత కలిగిన వినికిడి పరికరాన్ని అమర్చేందుకు ప్రయత్నాలు చేశాయి. ఈ పరికరం రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ ఆధారంగా పనిచేస్తుంది. దీనికి కిలోల కొద్దీ ప్లూటోనియం అవసరం. సరిహద్దు వెంబడి చైనా క్షిపణి, అణు పరీక్షలపై నిఘా ఉంచే సెన్సార్లకు ఇది శక్తినిస్తుంది.

ఈ పరికరాన్ని నందాదేవి శిఖరంపైకి తీసుకెళ్లేందుకు భారత నేవీ అధికారి మన్మోహన్ సింగ్ కోహ్లీ నేతృత్వంలోని బృందం.. అమెరికా బృందంతో కలిసి పనిచేసింది. వీరంతా కలిసి ఈ శిఖరం నాలుగో క్యాంప్ వరకు ఆర్‌టీజీ జనరేటర్, ఆంటెనా, ఏడు ప్లూటోనియం క్యాప్సుల్స్, రెండు ట్రాన్స్‌రిసీవర్ సెట్లను తీసుకెళ్లారు. అక్కడి నుంచి షేర్పాల సాయంతో శిఖరంపైకి తీసుకెళ్లాలనుకున్నారు. అయితే, మంచు తుపాను కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో నాలుగో క్యాంప్ వద్ద పరికరాలను ఉంచి నాడు ఈ బృందాలు వెనుదిరిగాయి. ఆ మరుసటి ఏడాది భారత బృందం తిరిగి అక్కడకు వెళ్లి చూడగా.. ఆ పరికరం కన్పించలేదు. మంచు తుపానులో అది కొట్టుకుపోయి ఉండటమో లేదా మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ శిఖర ప్రాంతంలో న్యూట్రాన్ డిటెక్టర్లతో గాలించినా.. ప్లూటోనియం జాడ దొరకలేదు. అప్పటి నుంచి ఈ డివైజ్ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ పరికరంలోని ప్లూటోనియం పీయూ–239.. నాగసాకిపై ప్రయోగించిన అణుబాంబులో ఉపయోగించిన ప్లూటోనియంలో మూడోవంతుకు సమానమని చెబుతారు.

**ఏంటీ ఆర్‌టీజీ..**

రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ అనేది రేడియోధార్మిక పదార్థం నుంచి వెలువడే వేడిని ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పరికరం. దీన్ని సాధారణంగా అంతరిక్ష ప్రయోగాలు లేదా సోలార్ పవర్ పనిచేయని మారుమూల ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తారు. ఇది చాలా శక్తిమంతమైనది. కొన్ని దశాబ్దాల పాటు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుంది. అయితే, ఇది అణు బాంబు తరహాలో పేలేది కాదు. అయితే, ఒకవేళ ఈ పరికరం దెబ్బతింటే మాత్రం.. దాని నుంచి వెలువడే రేడియేషన్ చాలా ప్రమాదకరంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గత కొన్నేళ్లుగా అమెరికా, భారత్ సెర్చ్ బృందాలు ఈ పరికరం కోసం గాలిస్తున్నప్పటికీ.. ఆ ప్రయత్నాలు ఫలించలేదు. దానికి ఏమైందనే విషయంపైనా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ పరికరం హార్డ్‌వేర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని ఉంటారనే ప్రచారం కూడా ఉంది. అయితే, ఇప్పటికీ నందా దేవి శిఖరంపై మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలే ఎక్కువగా ఉన్నాయి. 1978లో భారత అటామిక్ ఎనర్జీ కమిషన్ దీనికి సంబంధించి ఓ నివేదిక ఇచ్చింది. స్థానిక నదీ జలాల్లో ప్లూటోనియం కలిసినట్లు ఆనవాళ్లు లేవని అందులో పేర్కొంది. అయితే, ఆ పరికరం కచ్చితంగా ఏ ప్రాంతంలో ఉందనే విషయాన్ని మాత్రం అందులో ప్రస్తావించలేదు.

**గంగమ్మ పుట్టినింట అణు భయం..**

నందా దేవి హిమనీనదాల నుంచే రిషి గంగా, ధౌలీగంగా నదులు జన్మిస్థాయి. ఈ రెండూ అలకనంద, భాగీరథిలో కలుస్తాయి. అనంతరం గంగా నదిగా వ్యవహరిస్తాం. ఈ నదీ జలాలు మన దేశంలో కోట్లాది మందికి జీవనాధారం. విశ్లేషకుల అంచనాలు నిజమై.. ప్రస్తుతం ఆర్‌టీజీ పరికరం మంచు ఫలకల కింద చాలా లోతులో సమాధి అయి ఉంటే.. దాని వల్ల తక్షణమే ముప్పు కలిగే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. కానీ, కాలక్రమేణా ఆ పరికరం దెబ్బతిని.. అందులోని రేడియోధార్మిక పదార్థాలు వాతావరణంలో కలిస్తే మాత్రం.. నదీజలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇందుకు చాలా తక్కువ అవకాశం ఉన్నప్పటికీ.. అది జరిగితే మాత్రం ప్రభావం తీవ్రంగా ఉంటుందని పర్యావరణవేత్తలు అంచనా వేస్తున్నారు. హిమనీనదాలు కరుగుతుండటం, వరదల వంటి విపత్తులు, పర్యావరణపరంగా సున్నితంగా ఉండే

# అధికారులు, సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి,,

●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 15, 2025:





2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల- జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 3వ విడతలో భాగంగా ఈ నెల 17వ తేదీన జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మంచిర్యాలజిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, సౌచాలయాలు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ ...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

**సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్**





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ గారి జన్మదిన సందర్భంగా సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ మధు యాష్కీ గౌడ్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటు సభ్యునిగా ఉండి సమైక్య ఆంధ్రుల పైన అనేక ఉద్యమాలు చేపట్టి ఢిల్లీలో పార్లమెంటులో తెలంగాణ గలం వినిపించి తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా అనేక విధాలుగా నష్టపోతున్నారని గళం విప్పి అనేక పోరాటాలలో మధు యాష్కీ గౌడ్ ప్రత్యక్షంగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో మధు యాష్కీ గౌడ్ పాత్ర కీలకమని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీలో గ్రామీణ మండల ప్రాంతాలలో బడుగు బలహీన వర్గాల సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను రాజకీయపరంగా ఎంతోగా చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తలను తయారుచేసిన ఘనత మధు యాష్కీ గౌడ్ గారికి దక్కుతుంది అన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 42% బిసి రిజర్వేషన్ అమలు చేయాలని చేస్తున్న కృషిలో మధు యాష్కీ గౌడ్ గారి పాత్ర కీలకమని అన్నారు రానున్న రోజులలో మధు యాష్కీ గౌడ్ రాజకీయంగా అనేకమైన పదవులను అలంకరించాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పీస్ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్క స్వామి నల్లమాస్ రవీందర్ గౌడ్, గుమ్మిడేల్లి రమేష్ సిరిపంగ శివ కుమార్ ఎండి అఖిల్ అన్యపు గణేష్ ప్రభాకర్ బెండ ఆంజనేయులు చిన్నం శ్రీనివాస్ డాకూరి ప్రకాష్ ఎండి వాజిద్ నరేష్ శివ మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించండి,,

●చెన్నూరు నియోజకవర్గం లో దందాలకు చోటు లేదు,,

●రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 16:





గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించగలరని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, సోమవారం రోజున భీమారం మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు, భీమారం కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి కి మద్దతుగా ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి తన ప్రథమ లక్ష్మమని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని నేను ఈ ప్రాంతం నుండి మంత్రిగా ప్రభుత్వంలో ఉన్నానని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ మద్దతులను గెలిపించాలని, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, చెన్నూరు నియోజకవర్గం లో దందాలకు చోటు లేదని, గ్రామపంచాయతీ ఎన్నికలలో మంచి అభ్యర్థులను ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వోడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, నల్ల రవి, చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, పోడేటి రవి, దర్శనాల రమేష్, అమర్ సింగ్, పాల్గొన్నారు

## మర్రి నర్సింహా రావు దశదిన కార్యక్రమం లో పాల్గొన్న వేం ఆర్ సి - చిలువేరు సమ్మి గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 15



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన కేసముద్రం మండల మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు సోదరులు (చిన్న తమ్ముడు) సీనియర్ సివిల్ కాంట్రాక్టర్ మర్రి నర్సింహా రావు అనారోగ్యం తో పరమపదించగా ఖర్మల లో భాగంగా తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి నర్సింహా రావు కటుంబానికి కి మనోధైర్యాన్ని కల్పించారు వేం రాం చంద్రారెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్ కుమార్, భూమటి పురుషోత్తం, మల్లన్న పాల్గొన్నారు..

# ముదిరాజ్ లు రాజకీయంగా ముందుండాలి

●రాష్ట్ర అధ్యక్షులు, మండలి వైస్ చైర్మన్ డా. బండ ప్రకాష్ ముదిరాజ్

వెల్దండ,డిసెంబర్,17(జనసముద్రం న్యూస్)





ముదిరాజులు రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలని ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మండలి వైస్ చైర్మన్ డా. బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం శ్రీశైలం నుంచి హైదరాబాద్ బయలుదేరిన క్రమంలో వెల్దండ మండల కేంద్రంలో కాసేపు ఆయన ఆగి ముదిరాజ్ లతో చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల స్థానిక ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన వెల్దండ ఉపసర్పంచ్ బస్న మోని శ్రీను, వార్డు సభ్యులు మిరియాల మంజుల శ్రీను, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, చెరుకూరు గ్రామ వార్డు సభ్యులు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్ లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, జిల్లా యువజన ముదిరాజ్ అధ్యక్షులు చందు, జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ భూనుచందర్, వెల్దండ మండల అధ్యక్షుడు బాధేపల్లి మల్లేష్, యువజన అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్, అన్నేపు వెంకటేష్ , మాసుల బాలరాజు,మొక్తల శ్రీనివాస్, కసారపు మల్లేష్, గంటల నరసింహ, మాసుల మల్లేష్, రంగరాతీ శ్రీశైలం, శివ, రమేష్ తదితర నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించండి,,

●కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధి,,

●పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం,,

●తెలంగాణ రాష్ట్ర గనులు,కార్మిక శాఖ మంత్రి,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 14:



మంచిర్యాల జిల్లా గంగిపల్లి గ్రామంలో సోమవారం చెన్నూరు నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర గనులు,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుందిల్ల రాజేశ్వరి మల్లేష్ ను కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గంగిపల్లి గ్రామానికి 117 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని,50లక్షలతో ప్రభుత్వ పాఠశాల కట్టిస్తున్నామని,జనవరిలో ఇంకొక 25 ఇండ్లు మంజూరు అయ్యేలా చేస్తామని,జనవరిలో గ్రామ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయలు కేటాయిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రానివాళ్లకు వచ్చేలా చర్యలు చేపడుతామని,2009లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంగ్రెస్ హయంలోనే వచ్చిందని,ఇప్పుడు 3వ ఫేస్ 800 మెగవాట్ల ప్లాంట్ నిర్మాణానికి జనవరిలో శంకుస్థాపన చేయనున్నామని, ఎస్టిపిపి ప్రభావిత గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. చెన్నూరు లో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు ,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 15, 2025: మంచిర్యాల





జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆర్. రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి. రవి, టి. ప్రణబ్ లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్సిల్ సేవ, జీవిత భీమా, ఆర్.డి., సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 50 కోట్ల నిధులతో అనేక సామాజిక సేవలు అందిస్తున్న ఏకైక క్లబ్ వాసవి క్లబ్స్...





- విద్య రంగంలో విదేశీ విద్యకు ఉచితంగా రుణాలు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు వాసవి క్లబ్...
- వాసవి క్లబ్ నూతన భవనం ప్రారంభించిన ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ

జన సముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా
విద్యా వైద్యం వ్యాపార రంగాల్లో ఉచితంగా దేశవ్యాప్తంగా సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్ సమీపంలో ఆదివారం సువిశాలమైన వారణాసి నూతన భవనాన్ని ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా 35 దేశాల్లో సేవలు అందిస్తున్నామన్నారు, భారతదేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, మహారాష్ట్ర, గోవా తో పాటు అనేక రాష్ట్రాల్లో వాసవి క్లబ్ సేవలు కొనసాగుతున్నాయి అని అన్నారు.

వాసవి క్లబ్ 1961 సంవత్సరంలో 11 మంది సభ్యులతో మొదలై నేడు వేలాది సభ్యులతో దేశవ్యాప్తంగా 1467 క్లబ్లు లు విస్తరించామని అన్నారు.

విద్య రంగంలో విదేశీ విద్యకు ఉచితంగా రుణాలు అందిస్తున్నామన్నారు. వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని వారణాసి, తిరుపతి, బెంగళూరు, యాదాద్రి భువనగిరిలో స్వంత భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంచేల వారిగా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు.50 కోట్ల నిధులతో అనేక సామాజిక సేవలు అందిస్తున్న ఏకైక క్లబ్ వాసవి క్లబ్స్ అని రామకృష్ణ అన్నారు. వాసవి క్లబ్ ఆర్య వైశ్యులకు రక్షణ కవచం లాంటిది అన్నారు. శేరు లింగంపల్లి, సంగారెడ్డి, వైజాగ్ ప్రాంతాల్లో గుండె వ్యాధులకు ఆపరేషన్ చేసి ప్రాణాలను కాపాడమని అన్నారు.ఆర్యవైశ్యులు అత్యంత పేద వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అన్నారు. సభ్యుల సహకారం వారు అందించిన సేవలతో దేశవ్యాప్తంగా మరిన్ని సేవలకు భవిష్యత్తులో అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాస్,ఆదిల్ వెంకటేశం, బోడ ప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దిడిగం లక్ష్మయ్య, కార్యదర్శి సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ కొడితల కరుణాకర్, తాటి పల్లి రవీందర్, పోకల సోమన్న, చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి, రంగా కిష్టయ్య, వైస్ పద్మామల ప్రభాకర్, ఐపిసి మంచాల ప్రభాకర్, ఆర్ సి తాటిపల్లి రవీందర్, జడ్ సి పోకల సోమన్న, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా గెలిచిన సర్పంచులను సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

( జనసముద్రం న్యూస్ జై చిరంజీవ వర్గం డిసెంబర్ 15)
జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బలపరిచిన 70 మంది సర్పంచులు మరియు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందగా 65 మంది గ్రామ పంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే మాట్లాడుతూ

నన్ను నమ్మి అభివృద్ధి నీ కాంక్షించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు.రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం రేషన్ కార్డులు ఉచిత కరెంట్ ఉచిత బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో పండగలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో




ఇందిరమ్మ రాజ్యం నడుస్తుంది.ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేసిన జగిత్యాల ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను భారీ మెజారిటీలతో గెలిపించారు.నా పై నమ్మకం తో నేను బలపరిచిన 70 మంది సర్పంచులు వారి పాలకవర్గ సభ్యులు నాతో కలిసి నడవడానికి ముందుకు వచ్చారు వారికి నా శు భాకాంక్షలు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతుతో గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచన చేస్తున్నారని అందులో భాగంగానే కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపే సాక్ష్యం అని అన్నారు.గిరిజన గ్రామాలు తండా లకు నిధుల కోసం జిల్లా మంత్రిని కోరడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే.ముఖ్య మంత్రి ,జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారి సహకారం తో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, KDCC జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,సురేందర్ రావు,రౌతు గంగాధర్,గోడిసెల గంగాధర్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగానమ్మను దర్శించుకున్న రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15
ఏలూరు శతాబ్దకాలంపైగా ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న ఏలూరు తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవారీ జాతర 2025 – 26 లో భాగంగా అమ్మవార్లను తమ కుమార్తెతో కలిసి సోమవారం తెల్లవారుజామున దర్శించుకున్న రాష్ట్ర హెూం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత హెూం మంత్రి అనితకు మంగళ వాయిద్యాలతో, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన జాతర కమిటీ నిర్వాహకులు వంకీనేనీ భాను ప్రకాష్ మరియు జాతర కమిటీ నిర్వాహకులుజాతర సందర్భంగా మేడలలో కొలువుదీరిన శ్రీ కొర్లపాటి అంకమ్మ, శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబులను




దర్శించుకునీ అమ్మవార్లకు సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పూజల అనంతరం హెూం మంత్రి అనితకు అమ్మవారి చీరను కానుకగా సమర్పించి తీర్థప్రసాదాలు అందజేసిన ఏలూరు తూర్పు వీధి గంగానమ్మ జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భాను ప్రకాష్ మరియు జాతర కమిటీ నిర్వాహకులు.కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి చంటి ,ఏలూరు నగర మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిల్లపల్లి సారథి సహా పలువురు ప్రజా ప్రతినిధులు
హెూమ్ మంత్రి పర్యటన సందర్భంగా ఆలయం వద్ద జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు – బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఏలూరు జిల్లా అదనపుఎస్పీనక్కసూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్, వన్ టౌన్ సిఐ సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# అయ్యప్ప మాలధారణం నియమాల తోరణం...శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 15
అయ్యప్ప మాలధారణం నియమాల తోరణమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురం లోని హరి హరాదుల ఆలయంలో సోమవారం అయ్యప్ప మాలధారణ స్వాములుచే జరిగిన పూజల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.శివ లింగానికి ప్రత్యేక పూజలు గావించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని అన్నారు.చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడినజీవన విధానం , ధార్మిక భావాలు అలవడు



తున్నాయన్నారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ జనార్దన రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, యోగాంజులు రెడ్డి,ఆదిరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

- 17న పోలింగ్.. 9 మండలాలు.
- 163 గ్రామాలు.. 14 32 వార్డులు..
- జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి



జనసముద్రం న్యూస్, కోహెడ, డిసెంబర్ 15: (కోహెడ ప్రసాద్ రావు)
అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, ధూల్మిట్ట, మద్దూర్, చేర్యాల, కొమురవెల్లి, కొండపాక మరియు కుకునూరుపల్లి మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ విడత ఎన్నికల పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో మూడవ విడతలో అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాలలో 163 గ్రామాల్లో 1432 వార్డులకు సంబంధించి ప్రిసెండింగ్ అధికారులు 1718 మరియు అదనపు ప్రిసెండింగ్ అధికారులు 2123 మొత్తం 3841 అధికారులకు 1432 పోలింగ్ స్టేషన్ గాను ర్యాండమైజేషన్ ప్రక్రియ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత 09 మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు,ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే ను కలిసిన సర్పంచ్ రాజలింగం కాంగ్రెస్ నాయకులు.



అనంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి పల్లెపాటి నాగరాణి రాజలింగం మరియు వార్డు నెంబర్ లు మచ్చ రమేష్ మచ్చ విజయలక్ష్మి బాలకృష్ణ ఎర్ర మమత శంకర్ పబ్బల స్వాతి నర్సింహా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని క్యాంప్ ఆఫీస్ లో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమిటి కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పక్కిర్ కొండల్ రెడ్డి విఠల్ వెంకటేష్ ఎర్ర మహేష్ మంద శివ పల్లెపాటి చిన్న అంజయ్య పల్లెపాటి జహంగీర్ నీరుడు శేఖర్ పల్లెపాటి రాంబాబు రాజలింగం మచ్చ వసంత్ బండిరాల శివసాయి పాల్గొన్నారు.

# నూతన యుగంలో విలేఖరి నుండి రాజకీయాలకు లయన్ దొంత పురుషోత్తం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 15



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం మారుమూల ఏజెన్సీ గ్రామపంచాయతీ అయిన కోటగడ్డ గ్రామపంచాయతీలో దొంత పట్టాభి రామయ్య నాగమణి దంపతులకు పుట్టిన దొంత పురుషోత్తం గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుగా కొనసాగుతూ గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక కార్యక్రమాలు చేస్తూ, శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రెడ్డి నాయక్ ద్వారా అనేక ఉచిత కంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తూ, జిల్లాలో వందల మందికి పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించారు. పుట్టిన ఈ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామానికి ఏదో సేవ చేయాలన్న దృక్పథంతో రాజకీయాలకు వచ్చిన అనటి కాలంలోనే పద్మశాలి సంఘం జిల్లా యువజన విభాగానికి అధ్యక్షులుగా నియమింపబడ్డారు. ఎలాంటి పదవులు లేకుండా జిల్లా స్థాయిలో అనేక కార్యక్రమాలు చేస్తూ, బీసీ సంఘానికి జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అదేవిధంగా కోటగడ్డ గ్రామపంచాయతీకి తన వంతుగా రాజకీయాలలో ఉండి కొందరికైనా సహాయం చేయాలని ముందడుగు వేస్తూ నిన్న జరిగిన ఎన్నికలలో తను నామినేషన్ వేసి రోజు నుండి ఈరోజు వరకు నా వెంట ఉండి గెలిపించడ జరిగింది. ఈ సందర్భంగా దొంత పురుషోత్తం మాట్లాడుతూ ఈ గ్రామానికి నా వంతు సహకారాలు ఉంటాయి. నేను మీ ఊరి బిడ్డను, మీకు ఎలాంటి సహాయం కావాలన్నా తమ్ముడు పురుషోత్తం అని పిలిస్తే మీ ముందు ఉంటాను అని ప్రజలకు వాగ్దానం చేశారు.

# మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యం

## భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగళపల్లి సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మండలంలోని మంగళపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన పెద్దెల్లి శారద సురేష్ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నేడు భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలని అభివృద్ధి విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగల శేఖర్. తొంటి శ్రీనివాస్ పెద్దది మనోహర్ ఓరుగల తిరుపతి చందముండి శ్రీనివాస్ పెద్దెల్లి పృధ్వి. కురుమ సంగం సభ్యులు పాల్గొన్నారు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో పూర్వ విద్యార్థుల 6వ.అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

గోకవరం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 15.

గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 ఏళ్ల క్రితం 1988-89 విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న విద్యార్థినీ,విద్యార్థులు ఉద్యోగ రీత్యా,వ్యాపార రీత్యా వివిధ దేశాలలో,వివిధ రాష్ట్రాలలో స్థిరపడిన వారు ఆదివారం గోకవరం శివారు వీర్లంక పల్లి అప్పలస్వామి తోటలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని సందడి చేశారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో సందడి చేసి,పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను గుర్తుచేసుకొని,ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.దాసరి జ్యోతి, మెప్పెల్లి సుగుణ,యల్.చూడామణి పర్యవేక్షణలో అనేక రకాలైన ఆటల పోటీలు నిర్వహించి,మధురమైన స్వరంతో యాంకరింగ్ చేస్తూ.. సభకులను ఉత్తేజపరిచారు.అమలాపురం నుండి విచ్చేసిన



విశ్వంరాజు విజయ టీచర్ మధురమైన స్వరంతో ఎంతో నీతి, అర్థంతో కూడిన పాత పాటలు ఆలపించారు.ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం విచ్చేసిన మిత్రులకు అల్పాహారం,రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసిన హెడ్ కానిస్టేబుల్ గంటా వెంకన్న దొర,గ్రూప్ డైనమిక్ లీడర్స్ ను గ్రూపులో ఉన్న సభ్యులు గజమాలలతో, శాలువాలతో సన్మానించి సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమంలోనూ,ఆట పోటీల్లో గెలుపొందిన విజేతలకు కందుల బ్రదర్స్,గంగిశెట్టి మురళి,కాకుమాని సాంబ,పాలెపు మురళి,పాలాడి శ్రీనివాసరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రూప్ డైనమిక్ లీడర్స్ అయినటువంటి దాసరి కాశీ విశ్వనాథ్, కందుల రమణమూర్తి,నాగులకొండ సుబ్బారావు,మెప్పెల్లి జయరాజు మాట్లాడుతూ... మన గ్రూపులో ఎవరికైనా అనారోగ్యం ఏర్పడినప్పుడు, ఆర్థికపరమైన ఇబ్బందులు కలిగినప్పుడు మీరు చూపిస్తున్న ప్రేమకు,ఆర్థిక సహకారానికి అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు.ఇకముందు కూడా ఇట్టి రీతిగానే సహాయ సహకారాలు అందించాలని,మనము క్రమం తప్పకుండా ఆరు సంవత్సరాల నుండి ఒకచోట కలుసుకుంటున్నామని,వచ్చే సంవత్సరం కూడా గుబ్బల అనురాధ, దాసరి రోజా,దాసరి మంగతాయారు,గీత ఆర్థిక సహాయంతో వచ్చే సంవత్సరం కలుసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు తాటి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 15 బ్యూరో చీఫ్. ఉమ్మడి ఖమ్మం జిల్లా





అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామంలో మాజీ సర్పంచ్ సున్నం చిరంజీవి గారి తండ్రి సున్నం ముత్యాలు దొర గారి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు.
ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ సున్నం లలిత, కొత్తూరు. వెంకటేశ్వరరా వు, పెద్దారపు. నాగరాజు నాగరాజు , ముత్యాల. రాము,వాడే రాంబాబు, పొట్ట వెంకటేష్ , సిపిఐ ఆదినారాయణతదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువు చెరువు అలుగు వద్ద ఘన జల హారతి

- ●వ్యవసాయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత - రాజంపేట టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 15,

ఒంటిమిట్ట చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయి అలుగు పొంగిపొర్లడంతో సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి జగన్మోహన్ రాజు గ్రామదేవత గంగమ్మకు చెరువు అలుగు వద్ద భక్తిశ్రద్ధలతో జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో చెరువు నిండడం రైతుల్లో, గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపింది. చెరువు పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.
ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి చామర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, రైతే రాష్ట్రానికి వెన్నెముక అని,వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. చెరువులు, కాలువలు, వాగులు పునరుద్ధరణ ద్వారా సాగునీటి వనరులను బలోపేతం చేస్తూ రైతులకు శాశ్వత భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఒంటిమిట్ట చెరువు నిండటంతో ఈ ప్రాంతంలోని విస్తారమైన ఆయకట్టు భూములకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలకు మేలు జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్ రెడ్డి, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి పాల్గొని రైతులతో మాట్లాడారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.చెరువు చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ యానాదయ్య, ఇరిగేషన్ డీఈ, ఏఈ, ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు చెరువు అలుగు, కట్టల పరిస్థితిని పరిశీలించారు. చెరువు నీటి విడుదలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, వీరాంజనేయరెడ్డి, ఈశ్వరయ్య, శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచ్ లక్ష్మి నర్సయ్య, నారాయణరెడ్డి,ఎంపిటిసి భాష, మౌలాలి మహిమ్,చింతగింజల సుబ్రమణ్యం, బి. శ్రీనివాసులు, చంద్రపాల్, జయసింహారెడ్డి, రోశయ్య, నాగరాజా చంద్ర, శ్రీహరి, రాజారెడ్డి, అయవారయ్య, కట్ట సుబ్బరాయుడు వి వెంకటేష్, శివారెడ్డి,గపూర్ , రవిశంకర్ తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చెరువు నిండుగా ఉండటంతో రాబోయే ఖరీఫ్, రబీ పంటలకు సాగునీటి సమస్య ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ శ్రేయస్సు, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గంగమ్మకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని భక్తిపూర్వకంగా ముగించారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

అర్ధవీడు డిసెంబర్ 15 (జన సముద్రం న్యూస్)



పొట్టి శ్రీరాములు వారి వర్ధంతి సందర్భంగా అర్ధవీడు మండల ఎంపీడీవో కార్యాలయం నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాసిం పీరా , డిప్యూటీ ఎంపీడీవో వీర్రాజు సమక్షంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో ఖాసిం పీరా మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయిందని, ప్రజల హక్కుల కోసం త్యాగం చేయడం ఎంత గొప్పదో ఆయన జీవితం ద్వారా తెలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు అందరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు నిస్వార్థ సేవలు అందించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని మహానీయునికి శ్రద్ధాంజలి ఘటించారు.

# అర్ధవీడు బస్టాండ్ లో ఆర్టీసీ బస్సులకు తృటిలో ప్రమాణం

- ●ఇరుకు రోడ్లతో అర్ధవీడు బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులకు ప్రమాద భయం
- ●బస్టాండ్ నందు రోడ్లు ఇరుకుగా మారడంతో తృటిలో తప్పిన ఆర్టీసీ ప్రమాదం
- ●రెండు బస్సులు క్రాస్ కా బివడం కష్టమే అర్ధవీడు బస్టాండ్‌లో ప్రమాద హెచ్చరిక
- ●అర్ధవీడు బస్టాండ్‌లో ట్రాఫిక్ అవస్థలు - ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం
- ●ఇరుకు రోడ్లు, ట్రాఫిక్ రద్దీ





**అర్ధవీడు బస్టాండ్‌లో ప్రమాదం తప్పిన**

- ●అర్ధవీడు బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులకు తృటిలో ప్రమాదం

అర్ధవీడు డిసెంబర్ 15 (జన సముద్రం న్యూస్)

అర్ధవీడు బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఆర్టీసీ బస్సులకు తృటిలో ప్రమాదం తప్పింది. బస్టాండ్ నందు రోడ్లు ఇరుకుగా ఉండటంతో రెండు బస్సులు ఒకేసారి క్రాస్ చేసి వెళ్లడం చాలా కష్టసాధ్యంగా మారింది.
ఈ క్రమంలో కంకర మిషన్‌ను దాటిచెప్పే సమయంలో ఆర్టీసీ బస్సుకు తగలడంతో బస్సు వెనుక భాగం స్వల్పంగా దెబ్బతిన్నది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఉండగా ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.
సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బస్టాండ్ పరిసర ప్రాంతంలో రోడ్ల విస్తరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# సి.కొత్తపల్లిలో పశువైద్య శిబిరం.

పుల్లల చెరువు,డిసెంబర్ 16 జనసముద్రం న్యూస్.



మండలం లోని సి.కొత్తపల్లి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు.పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణకు పశువులకు వైద్యాధికారి నాగుల్ మీరా చికిత్సలు చేశారు.ఎర్రగొండపాలెం పశు సంవర్ధక సంచాలకులు బాలునాయక్ మాట్లాడుతూ,ఈ సీజన్ లో పశువులకు గర్భకోశ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు పశువుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని,పశుసంవర్ధక సహాయకుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి నాగుల్ మీరా,సహాయకులు ఆదినారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

# గన్నవరం వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ అనగాని రవి ప్రెస్ మీట్.

- ●ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్




వైసీపీ పార్టీ సేకరించిన కోటి సంతకాల ప్రతులు ఇప్పటికే జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించాం.నేడు జిల్లా కార్యాలయం నుండి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వెళ్ళనున్నాయి.ప్రతి పేదవాడికి ఉచిత మెడికల్ విద్య అందాలంటే ప్రభుత్వంమే నిర్వహించాలి.అందుకే జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు 5 వేల కోట్లు ఖర్చు చేయలేకపోతుంది.చంద్రబాబు ప్రచారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాడు.లూలూ లాంటి ప్రవేటు సంస్థలకు వేలకోట్లు భూములు తక్కువ ధరకు ఇస్తున్నారు.పవన్ కళ్యాణ్ సుగాలి ప్రీతి విషయంలో నోరు మెదపడంలేదు.ప్రజల కోసం ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ప్యాకేజి తీసుకుని ఏమి మాట్లాడం లేదు.చంద్రబాబు నాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు.నేడు దానిని ప్రక్కన పెట్టి ఉద్యోగుల పై ఎదురు దాడి చేస్తున్నారు.నాడు జగన్మోహన్ రెడ్డి మోడీ సమక్షంలోనే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలం అయింది.అమరావతి కోసం తీసికున్న రైతులకు న్యాయం చేయకుండా......చంద్రబాబు మళ్ళీ భూసేకరణ అంటున్నాడు.గ్రామాల్లో మద్యం ఎరులై పారుతుంది.జగన్మోహన్ రెడ్డి అప్పు చేస్తే శ్రీలంక అవుతుందని అన్నారు.నేడు చంద్రబాబు ప్రతి మంగళవారం అప్పులు చేస్తే ఏమి అవుతుంది......రాష్ట్రలో అక్రమ కేసులు ఎక్కువయ్యాయి. మర్లపాలెంలో వంశీని కలిశారని ఇద్దరిపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు.అధికారం ఏపార్టీ శాశ్వతం కాదు.చర్యకు ప్రతి చర్య ఉంటుంది.చట్టపరిధిలో అందరూ పనిచేయాలి. రెడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు పెడుతున్నారు.అధికారులు కూడా చట్టానికి లోబడి పనిచేయాలి.దాడులకు భయపడే ప్రసక్తే లేదు.

# కోటి సంతకాల సేకరణ పిలుపుమేరకు కాకినాడ తరలి వెళ్లిన గోకవరం మండల వైసీపీ నాయకులు

గోకవరం. జన సముద్రం న్యూస్ డిసెంబర్ 15





వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రయివేటు కరణ చేసే నేపథ్యంలో కోటి సంతకాలు కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో నాలుగు లక్షల పైగా పెట్టిన సంతకాలను కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా సమక్షంలో, మాజీ మంత్రి,మాజీ పార్లమెంట్ సభ్యులు,జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో విజయవాడ తరలింపునకు వేలాదిగా వచ్చిన కార్యకర్తలు,నాయకులు.ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ, దాసరి చిన బాబు,పాటి రాంబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,అక్షింతల రాజా, అంబటి అబ్రహం, నరాల శెట్టి నరసయ్య,తోలేటి రాంప్రసాద్, రౌతు జోగేశ్వరరావు,పి.సాయి వివేక్,నున్నం రాంబాబు, జాజుల ప్రసాద్,బిజ్జి,బత్తుల ప్రసాద్ శ్రీను,పైల కళ్యాణ్, గోకాడ చిట్టిబాబు,పల్లెల నాగబాబు, కొండలు,కృష్ణ, రమణ తదితర నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండమిద పల్లిలో ఆవుల జాతర.

**కుందుర్పి, డిసెంబర్ 15, జనసముద్రం న్యూస్:**
సోమవారం రోజున ఆవుల జాతరను నిర్వహించడం అన్వాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే మండల పరిధిలోని సోమవారం జాతరను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇంతకు మునుపు వందల సంఖ్యలో ఆవులను రైతులు సమీకరించి ఈ జాతర పండుగ ఎంతో వైభవపేతంగా నిర్వహించేవారు. తొలత ఎద్దులను స్థానాలతో ఆచరించి వివిధ రకాల పూలమాలలతో బెలూన్లతో సుందరంగా దుస్తులతో అలంకరించారు. స్థానిక రామస్వామి ఆలయం నుంచి ఆర్ డి టి వాటర్ ప్లాంట్ వరకు ప్రధాని రహదారి గుండా ఊరేగింపు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఈడుకు నిర్వాహకులు నిప్పు పెట్టగా ఎద్దులను రైతన్నలు మూడు ప్రదక్షిణలు చేయించారు. ఈ ఏడాది



రెండు పదుల సంఖ్యలో ఎద్దుల జాతర కొనసాగడం గమనార్హం. మూగ పశువులను ఈడి చెట్టు ప్రదర్శనలు చేయిస్తే ఎలాంటి వ్యాధులు దరి చేరవని రైతుల గట్టి నమ్మకం కలదు. అనంతరం ఎద్దులును ఉరాలు మొదతో గ్రామ వీధుల గుండా ఊరేగింపు ప్రదర్శనతో వెళుతూ తిరిగి ఇళ్ల వద్దకు చేరుకున్నాయి. వృషభ రాజులకు పూజలు చేసి అన్న సంతర్పణ నైవేద్యాలను సమర్పించి రైతులు భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమన్ని తిలకించడానికి గతంలో అధిక సంఖ్యలో వచ్చేవారు కానీ ప్రజలు ఈసారి చాలా తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఒకప్పుడు భారీగా బాణసంచా పేలుస్తూ, వందల సంఖ్యలో ఎద్దుల జాతరను విశేష జనము మధ్యన కొనసాగించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించలేదు. రైతులతో ఆర్థికపరంగా చిల్లి గవి చేతిలో లేక దిక్కులు సూచన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ప్రతి ఒక్కరూ అధికంగా యంత్రాలను పంట సాగుకు వినియోగిస్తున్నారు ప్రస్తుతం. తద్వారా పశువులను రైతులకు కనుమరుగయ్యాయి. మండలంలోని మూగ పశువుల సంఖ్య గణనీయంగా తగ్గినట్టు తెలుస్తుంది. భవిష్యత్తులో పాడి పశుసంపద కరువు కావడంతో ఎద్దుల జాతర కనుమార్గయ్యే పరిస్థితి ద్వాపరించింది.

# 10 వ తరగతి స్టడీ అవర్స్ తనిఖీ.



**పుల్లల చెరువు,డిసెంబర్ 16 జన సముద్రం న్యూస్.**
మండలంలోని మర్రివేముల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో 10 వ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా స్టడీ అవర్స్ ను ఎంఈవో ఎం.వెంకట భాస్కర్ సోమవారం తనిఖీ చేశారు. 10 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకొని,పదవ తరగతి నందు మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మన సంస్కృతి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపిన శ్రీ ప్రజ్ఞ విద్యార్థులు

**గన్నవరం:జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఇటీవల మన సంస్కృతి సంస్థ వారు రాష్ట్ర స్థాయి లో తెలుగు మరియు హిందీ భాషల్లో ప్రతిభ పరీక్షలు నిర్వచడం జరిగింది. ఆ పరీక్షల్లో గన్నవరం శ్రీ ప్రజ్ఞ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్షలో జి అవుటపల్లి శ్రీ హరిణి ద్వితీయ స్థానం , అదేవిధంగా హిందీ ప్రతిభా పరీక్షలో చిత్రాడ దీక్షిత ద్వితీయ స్థానం సాధించారు. ఈ



ఆదివారం తిరుపతిలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఆ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం





ఉపకులపతి అయిన ప్రొ.ఎం జి ఆర్ యస్ కృష్ణమూర్తి గారి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకోవడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ అధికారిక చిహ్నంలో ఉర్దూకు స్థానం కల్పించాలి

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్



**మార్కాపురం, డిసెంబర్ 15 (జన సముద్రం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ అధికారిక భాషగా ఉన్న ఉర్దూ భాషను రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నంలో చేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మార్కాపురం పట్టణంలో సబ్ కలెక్టర్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, 2022లో అప్పటి వైయస్సార్సీపీ ప్రభుత్వం ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్ రెండవ అధికారిక భాషగా ప్రకటించిందని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం 2017లో ఉర్దూను రెండవ అధికారిక భాషగా గుర్తించి, రాష్ట్ర అధికారిక చిహ్నంలో ఉర్దూ భాషకు గౌరవప్రదమైన స్థానం కల్పించిందన్నారు.

ఉర్దూ భాష భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో పొందుపరచబడిన అధికారిక భాషగా ఉండటమే కాకుండా, ఉత్తరప్రదేశ్, బీహార్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో విస్తృతంగా వినియోగంలో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా భాషా వైవిధ్యాన్ని గౌరవిస్తూ రాష్ట్ర అధికారిక చిహ్నంలో ఉర్దూ భాషను చేర్చాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖాసిం, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం కేంద్రంగా భారీ ప్రదర్శనబీ రాష్ట్ర నేతలకు ప్రజల మద్దతు సందేశం

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
జిల్లా కేంద్రం మచిలీపట్నం ఈరోజు ఉదయం రాజకీయ ఉత్సాహంతో దద్దరిల్లింది. వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'కోటి సంతకాల సేకరణ' విజయవంతం కావడంతో, జిల్లా నుండి సేకరించిన బాక్సులను రాష్ట్ర కేంద్రానికి ర్యాలీగా తరలించారు. ఈ ప్రదర్శనలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### గన్నవరం నేతల క్రియాశీలక పాత్ర

ఈ ర్యాలీలో గన్నవరం నియోజకవర్గ నేతలు ప్రముఖంగా పాల్గొన్నారు. గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ర్యాలీని ముందుండి నడిపించింది. క్రిస్టియన్ సెల్ నాయకులు పొలిమేర పేతురు, రాష్ట్ర మహిళా నాయకురాళ్లు రాచేటి రుతుమ్మా, పద్మ, రజిని వంటి వారు పెద్ద సంఖ్యలో కార్యకర్తలను సమీకరించి ప్రదర్శనను విజయవంతం చేశారు.

అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ, "ఈ కోటి సంతకాలు మా నాయకత్వంపై ప్రజలకు



ఉన్న విశ్వాసానికి, మద్దతుకు నిదర్శనం. ప్రజల ఆకాంక్షను రాష్ట్ర కేంద్రానికి బలంగా వినిపించేందుకే ఈ ర్యాలీ." అని తెలిపింది.

### బాక్సులతో ప్రత్యేక వాహనం

కోటి సంతకాలు ఉన్న బాక్సులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి, నినాదాల మధ్య ర్యాలీగా బయలుదేరారు. వందలాది మంది కార్యకర్తలు, నాయకులు జెండాలు చేతబట్టి వాహనాన్ని అనుసరించారు.

పొలిమేర పేతురు మాట్లాడుతూ, "మా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ




సంతకాలు తెలియజేస్తున్నాయి. ప్రతి సంతకం ఒక బలమైన మద్దతు." అని పేర్కొన్నాడు.

### లక్ష్యం నెరవేరింది

సంతకాల సేకరణ లక్ష్యం విజయవంతం కావడంతో, ఈ ర్యాలీని విజయోత్సవంగా పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మచిలీపట్నం నుండి బయలుదేరిన ఈ ర్యాలీకి దారి పొడవునా ప్రజలు, పార్టీ అభిమానులు మద్దతు తెలిపారు. ఈ సంతకాల సేకరణ బాక్సులను త్వరలోనే రాష్ట్ర రాజధానిలోని పార్టీ అధిష్టానానికి అందించనున్నారు.

# అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక. గంగాధరలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్ ,వార్డు సభ్యులు దాది మోహన్,గజ్జెల రేవతి-రవి,చిందం శ్రీనివాస్,వేముల ధనలక్ష్మి,చిప్ప స్రవంతి-సురేశ్, దూస మధు,చిప్ప కమల,కట్ట కావ్య శ్రీ-వేణు,రామిడి శ్రీనివాస్, సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యం వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, చిప్ప చక్రపాణి,శ్రీనివాస్,గుండ రాజేశం, దూసరాజు, సుధాకర్,కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# మరో వివాదంలో బిహార్ సీఎం.. మహిళ హిజాబ్ లాగిన నీతీశ్

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. పట్నాలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ఓ మహిళ హిజాబ్‌ను లాగారు. దీనికి సంబంధించి వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇది ఆయన మానసిక చర్యను తెలియజేస్తోందంటూ కాంగ్రెస్, ఆర్జేడీ విమర్శలు గుప్పిస్తున్నాయి.

పట్నాలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఓ వైద్యురాలికి ఆయుష్ సర్టిఫికెట్‌ను నీతీశ్ తన చేతులమీదుగా అందజేశారు. సర్టిఫికెట్‌ను చేతికిచ్చిన ఆయన.. డాక్టర్ ముఖంపై ఉన్న హిజాబ్‌ను కొంతమేర



తొలగించారు. సీఎం చర్యకు మహిళ స్పందించనప్పటికీ.. నిశ్చేష్టురాలై చూస్తూ ఉండిపోయారు. అదే స్టేజీపై ఉన్న కొందరు నవ్వుతూ కనిపించారు. అక్కడే ఉన్న డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి మాత్రం సీఎంను ఆపే ప్రయత్నం చేయడం వీడియోలో కనిపించింది.

సీఎం చర్యను కాంగ్రెస్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టింది. నీతీశ్‌కు పూర్తిగా మతిభ్రమించినట్లు ఉందంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. మహిళల పట్ల జేడీయూ- భాజపా సంకీర్ణ ప్రభుత్వ వైఖరి ఏంటో ఈ ఉదంతం తెలియజేస్తోందంటూ ఆర్జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల సమయంలోనూ నీతీశ్ ఇలానే.. ఓ మహిళ మెడలో పూలదండ వేయడం వివాదాస్పదమైంది. దీంతో ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదంటూ విమర్శలు ఎక్కుపెట్టాయి.

# సంపన్న కార్పొరేషన్‌కు ఓట్ల పండగ.. జనవరిలో ముంబయి స్థానిక ఎన్నికలు

ఇంటర్నెట్‌డెస్క్ : ముంబయిలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే 32 జిల్లా కౌన్సిళు ,, 336 పంచాయతీ సమితులకు ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది. తర్వాత రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది .బీఎంసీతో పాటు పుణె, ఠాణె వంటి ప్రధాన జిల్లాలకు జరగనున్న ఈ స్థానిక ఎన్నికలను రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంటాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ప్రజల మూడ్‌ను ఇవి తెలియజేస్తుంటాయని భావిస్తుంటారు. ఉద్ధవ్ ఠాక్రే శివసేన, కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్‌ను ఇవి నిర్ణయిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బీఎంసీ దేశంలోనే అతి పెద్ద కార్పొరేషన్.. బడ్జెట్ పరంగా ఆసియాలోనే అతి పెద్దది. దేశంలోని పలు రాష్ట్రాల బడ్జెట్ విలువ కూడా



ఈ స్థాయిలో ఉండదు. ముంబయి , పుణె, ఠాణె జిల్లాల్లో స్థానిక ఎన్నికలు 2022 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఓబీసీ రిజర్వేషన్లు, వార్డుల పునర్విభజనకు సంబంధించి నెలకొన్న వివాదాల కారణంగా ఈ ఎన్నికలు వాయిదా పడ్డాయి. పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్నికలను జనవరి 31లోగా నిర్వహించాలని సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించింది. ఈ క్రమంలోనే తాజా ప్రకటన వచ్చింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,డిసెంబర్,16.2025



# సర్ధార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 15**

భారతదేశ తొలి ఉప ప్రధాని, హోంమంత్రి, భారత రత్న, దేశ ఏకీకరణ శిల్పి, ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్‌పటేల్‌వర్ధంతి సందర్భంగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘన నివాళులు అర్పించారు.

**ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ** దేశ సమైక్యతకు, ఏకత్వానికి కృషి చేసిన మహనీయులు సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు.

# ఆధ్యాత్మిక సేవలు, సామాజిక సేవలు చేపట్టడం శుభపరిణామం.

- **రక్తదాతలు ప్రాణదాతలు.**
- **రక్తాన్ని 34మంది దానం చేసిన రక్తదాతలు .**
- **ఘనంగా రాధాస్వామి ఆశ్రమంలో సత్సంగము.**
- **చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్త దానం..**



**కుందుర్పి, డిసెంబర్ 15,జనసముద్రం న్యూస్**

కంబదూరు మండల పరిధిలోని గుద్దెళ్ల గ్రామంలో ఆదివారం రాధాస్వామి సత్సంగ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో దుర్గం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమ్ అజైబ్ కృప ఆశ్రమ్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రాధాస్వామి భక్తులు తమ అమూల్యమైన రక్తాన్ని దానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పళ్ళ మొక్కలు,పూల మొక్కలు మరియు నీడనిచ్చు మొక్కలను ఇళ్ళ ముందు మరియు పొలం గట్లలో,అలాగే రహదారులకు ఇరువైపులా నాటడానికి భక్తాదులకి ఇవ్వడం జరిగింది.

ఈ మహా రక్తదాన శిబిరాన్ని సంత్ సద్గురు బాబా రామ్ సింగ్ జీ మహారాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబాజీ మాట్లాడుతూ...ఆధ్యాత్మిక సేవలతోపాటు ఇలా సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం శుభపరిణామం అని బాబాజీ తెలియజేశారు. ఈనాటి రక్తదాన శిబిరంలో 37 మంది రక్తదాతలు తమ అమూల్యమైన రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలుగా మారారు

ఈకార్యక్రమంలో లయన్:కంబాల తిమ్మారెడ్డి,వ్యవస్థాపక అధ్యక్షులు,(దుర్గం చారిటబుల్ ట్రస్ట్-కళ్యాణదుర్గం) పాటిల్ ఉదయ్ కుమార్ రెడ్డి,వ్యవస్థాపక కార్యదర్శి, (దుర్గం చారిటబుల్ ట్రస్ట్-కళ్యాణదుర్గం),జస్వంత్ కుమార్ వ్యవస్థాపక కోశాధికారి,(దుర్గం చారిటబుల్ ట్రస్ట్-కళ్యాణదుర్గం),డా:.నిఖిల్ ,(ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వైద్యులు)రెడ్ క్రాస్ సిబ్బంది మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# అంకన్నగూడెం పంచాయతీలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి , డిసెంబర్ 15**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం పంచాయతీలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం ప్రారంభించారు. గ్రామస్థాయిలో సమస్యలు లేకుండా చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన

ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు సమర్పించారు. వాటిని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌ద్వారామాట్లాడి సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

అనంతరం గ్రామంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వెట్టి సింగరాజు, గోపి, శ్రీను, భాష, పద్దం వెంకటకృష్ణ,నాలిశ్రీను,కోలామధుతదితరులుపాల్గొన్నారు.



# ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 15:**

ఒంటిమిట్ట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఒంటిమిట్ట మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిఅభినందించారు. రెండో అయోధ్యగా విరాజిల్లు తున్న ఒంటిమిట్ట మండలంలో అసాంఘికకార్యక్రమాలను ఉక్కు పాదం తో అణిచివేయాలనిఆమె ఎస్సై కి విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా ప్రారంభమైన తూర్పు తిరుమలవాసుని బ్రహ్మోత్సవాలు

- **విశ్వక్సేన వాహనంపై శ్రీవారి తొలి రోజు దర్శనం**
- **శేష వాహనంపై శ్రీ వర వాసుదేవ అవతారం**



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:15**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి తృతీయ బ్రహ్మోత్సవాలు ఆదివారం భక్తుల జయజయధ్వానాల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ధ్వజారోహణం, అంకురార్పణం వంటి వేదోక్త కార్యక్రమాలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల తొలి రోజు శ్రీవారు విశ్వక్సేన వాహనంపై సేనాధిపతిగా భక్తులకు దివ్య దర్శనమిచ్చి కటాక్షించారు.రెండవ రోజు సోమవారం స్వామివారు శేష వాహనంపై శ్రీ వర వాసుదేవ అవతారంలో ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను ఆనందింపజేశారు. అడుగడుగునా నీరాజనాలు, హారతులతో భక్తులు స్వామివారికి సేవలు అందించగా, గోవింద నామస్మరణ, కోలాట భజనలు ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక శోభతో నింపాయి.ఉత్సవాలకు తరలివచ్చిన భక్తుల కోసంఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, అల్పాహార ఏర్పాట్లు ఘనంగా కొనసాగుతున్నాయి. రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్వసిద్ధ ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తిశ్రద్ధలు, వేదమంత్రాల మాధుర్యం, స్వామివారి దివ్య లీలలతో బలభద్రపురం గ్రామం మొత్తం తిరుమల తలపించే ఆధ్యాత్మిక వాతావరణంలో పరవశిస్తోంది.

# ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి జడ్పీటీసీ వినతిపత్రం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 15**

జిల్లా పునర్విభజనలో ఒంటిమిట్ట మండలాన్ని రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో చేర్చే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, ఒంటిమిట్ట మండల ప్రజల అభ్యర్థనలను గౌరవించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి వినతిపత్రం సమర్పించారు.

ప్రభుత్వం విడుదల చేసిన తాజా జిల్లా పునర్విభజన గెజిట్ ప్రకారం ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లాలో కలపాలన్న ప్రతిపాదనలపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని ఆయన పేర్కొన్నారు. చరిత్రాత్మక, సాంస్కృతిక, పరిపాలనా అనుబంధాలు పూర్తిగా కడప జిల్లాతోనే ఉన్నాయని, అందువల్ల ఒంటిమిట్టమండలాన్నికడపజిల్లాలోనేకొనసాగించాల ని కోరారు.

**ప్రధాన అభ్యర్థనలు:**

ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి.

అది సాధ్యం కాకపోతే రాజంపేటను జిల్లా కేంద్రంగా చేసి ఒంటిమిట్టను అన్నమయ్య జిల్లాలో ఉంచాలి.

రాయచోటి కేంద్రంగా చేస్తే ఒంటిమిట్టకు తీవ్రమైన అసౌకర్యం ఏర్పడుతుందని, ఒంటిమిట్ట -రాయచోటి దూరం 102 కిలోమీటర్లకు పైగా ఉండటంతో పాటు ప్రత్యక్ష బస్సు సౌకర్యం కూడా లేదని తెలిపారు.

రాజంపేట-ఒంటిమిట్ట దూరం సుమారు 25 కి.మీ మాత్రమేనని, రవాణా సౌకర్యాలు సులభంగా ఉన్నాయని వివరించారు. రాష్ట్ర అధికారిక శ్రీరామాలయంగా గుర్తింపు పొందిన ఒంటిమిట్ట కోదండరామాలయం బ్రహ్మోత్సవాల నిర్వహణ పూర్తిగా కడపపై ఆధారపడి ఉందని గుర్తు చేశారు. రాయచోటి వైపు ప్రజలకు ఎలాంటి పరిపాలనా అనుబంధంలేదని,ఈమార్పును ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు. ఒంటిమిట్ట మండల ప్రజల ఆకాంక్షలను గౌరవించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి కోరారు.

# అర్ధవీడు మండలంలోని రైతు సేవా కేంద్రాల తనిఖీ

**అర్ధవీడు డిసెంబర్ 15 (జనసముద్రం న్యూస్ )**

మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ , అర్ధవీడు మండల వ్యవసాయ అధికారి జి శివ గంగ ప్రసాద్ కలిసి అర్ధవీడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయ పరిస్థితులు, ఇన్‌పుట్ల లభ్యతపై సమీక్ష నిర్వహించారు.

అధికారులు మాట్లాడుతూ, అర్ధవీడు మండలంలో సుమారు 6,500 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట సాగులో ఉందని తెలిపారు. ప్రస్తుతం ఈ పంట 20 రోజుల దశ నుండి 55 రోజుల దశలో ఉన్నదని పేర్కొన్నారు.



ఈ దశలో పంటకు నత్రజని అవసరం ఎక్కువగా ఉండటం వల్ల, మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో60టన్నులయూరియాఅందుబాటులోఉంచి నట్లుతెలిపారు.

అయితే కొంతమంది రైతులు అవసరానికి మించి, రెండు నుండి మూడు దఫాలుగా వేయవలసిన యూరియాను ఒకేసారి ఎక్కువ మోతాదులో తీసుకెళ్తున్నారని అధికారులు గుర్తించారు. కావున రైతులు పంట దశను బట్టి అవసరమైన మోతాదులో మాత్రమే యూరియాను రైతు సేవా కేంద్రాల నుండి తీసుకోవాలని సూచించారు.

యూరియానిరంతరంగాసరఫరా చేయబడుతుందని, రైతులుఆందోళనచెందకుండాఓపికతోఅవసరమైనం త మాత్రమే తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

ఈ చర్యల ద్వారా పంటకు సమతుల్య పోషకాలు అందడంతో పాటు, అందరికీ ఎరువుల సమాన లభ్యత సాధ్యమవుతుందని తెలిపారు.

# ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలి

- **అన్నమయ్య జిల్లాలో కలపాల్సి వస్తే రాజంపేటనే జిల్లా కేంద్రం చేయాలి**
- **రిలే నిరాహార దీక్షల డిమాండ్**
- **పదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు**





**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్ డిసెంబర్ 15:**

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని, రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో కలపవద్దని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి పదో రోజుకు చేరుకున్నాయి. ప్రజల ఆకాంక్షలు, భౌగోళిక అనుసంధానం, పరిపాలనా సౌలభ్యాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలన్న ఉద్దేశంతోఈదీక్షలుశాంతియుతంగాకొనసాగుతున్నా యని నిర్వాహకులు తెలిపారు. రిలే నిరాహార దీక్షలో మీనిగ వెంకటరమణ, పందేటి సురేష్ రాజు, నంది మండలం శంకర్రాజు, కే. ప్రసాద్, రాజా, సిద్దయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, చౌదయ్య, చంద్రపాల్, పెద్ద వెంకటయ్య, చెన్నయ్య లు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

**వీరు మాట్లాడుతూ**

"ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలకు కడప జిల్లాతో చారిత్రకంగా,పరిపాలనాపరంగాగట్టి అనుసంధానం ఉంది. ప్రజల అవసరాలు, రాకపోకల సౌలభ్యం దృష్ట్యా ఈ మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించడం ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఉంటుంది. భవిష్యత్తులో అన్నమయ్య జిల్లాలో కలపవలసిన పరిస్థితి ఏర్పడితే, ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం," అని తెలిపారు.

**శాంతియుతంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు**

ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయాలను తెలియజేస్తూరిలేనిరాహారదీక్షలుకొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.

మండలాల ప్రజల భావోద్వేగాలు, వాస్తవ పరిస్థితులనుప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు తెలియజేయడమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని వివరించారు.

ఈ దీక్షలకు జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి , గజ్జల నరసింహారెడ్డి, బొబ్బిలి రాయుడు,రామదాసు, గంగిరెడ్డి, ఎస్‌వి రమణ, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, శివారెడ్డి, కట్టా సుబ్బరాయుడు, గజ్జల శ్రీను, మౌలాలి,వీరాంజనేయరెడ్డి, శరత్ రెడ్డి ,లక్ష్మిరెడ్డి, సాలాబాద్ లక్ష్మీరెడ్డి వెంకటేశు , ఐవారయ్య, శీను, మధు ,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కే సుబ్బరాయుడు,రామసుబ్బయ్య,మౌలాలి,వెంకటయ్య , మాడా వెంకటసుబ్బయ్య, సి పెంచలయ్య, ఎం. నరసింహులు, హాజ్మతుల్ల తదితరులు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో పాల్గొన్నవారిని పరామర్శించి, ప్రజాభిప్రాయాన్ని శాంతియుతంగా తెలియజేస్తున్న తీరును అభినందించారు.

**ప్రజల మద్దతుతో కొనసాగుతున్న ఉద్యమం**

దీక్షా శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని సంఘీభావం తెలియజేశారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందనే ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసిన కారంపూడి టీడీపీ నేతలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 15**

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని ఆదివారం కారంపూడి టీడీపీ నేతలు మాచర్ల లో మర్యాదపూర్వకంగా కలిశారు. దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన మునుగోటి సత్యనారాయణ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం లో గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

అలాగే మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాటిచ్చాడంటే తప్పదు అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు.. కర్తవ్యం తో పనిచేసి దుర్గి, కారంపూడి రైతులకు మేలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య, మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్, చప్పిడి రాము, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# గోగులమూడిరాజుకు అంబేద్కర్ సేవరత్న అవార్డు ప్రధానం

**కంకిపాడు: జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం కుందేరుకు చెందిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజుకు ఆదివారం సాయంత్రం గుంటూరులో జరిగిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవరత్న అవార్డును అందజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా జాతి ఔన్నత్యం కోసం కృషి చేస్తున్నటువంటి వ్యక్తులను సత్కరించటంలో భాగంగా గోగులమూడి రాజు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డా. గోదా జాన్ పాల్ చేతుల మీదుగా ప్రధానం



చేసినట్లు రాజు తెలిపారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు అందుకున్న రాజు ను దళిత



సంఘాలతోపాటు,పలుప్రముఖులుఅభినందించారు.

# బీసీ వెల్ఫేర్ భవనం లో జరిగిన వడ్డెర ల మీటింగ్





జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 15
విజయవాడ గొల్లపూడి రోడ్ లోని బీసీ వెల్ఫేర్ భవనం లో సోమవారం వడ్డెర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్లు, బీసీ కార్పొరేషన్ అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొని... 1) వడ్డెర సొసైటీలకు మరియు కాంట్రాక్టు లైసెన్సు ఉన్న వడ్డెరలకు పురపాలక సంస్థ మరియు పంచాయతీరాజ్ జిల్లా పరిషత్ గ్రామపంచాయతీల వర్కర్లకు నామినేషన్ పద్ధతిలో కొన్ని వర్కులుకేటాయిస్తే వడ్డెరలు జీవనోపాధి బాగుంటుందని కోరారు. (2). వడ్డెర్ల కులవృత్తి కుండపని, మట్టి పని భవన నిర్మాణాలలో ఆధునిక పరికరాలు రావడం వలన కుల వృత్తులను కోల్పోతున్నారు. (3). వడ్డెర్లకు రాయలసీమ ప్రాంతాల్లో మైనింగ్ వ్యాపారం ఎక్కువ జరుగు ప్రాంతాలలో క్వారీ లీజులు ఇవ్వవలసిందిగా కోరారు. తదుపరి పలు అంశాలపై చర్చించడం జరిగింది.

# ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా నూతన సంవత్సర (2026) క్యాలెండర్ ఆవిష్కరణ



జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 15
ప్రియతమ నేత, మాచర్ల నియోజకవర్గం ఆరాధ్య దైవం, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేతులు మీదుగా కెసిపి గెస్ట్ హౌస్ నందు మాచర్ల నియోజకవర్గం 2026 కొత్త క్యాలెండర్స్‌లో మొదటి క్యాలెండర్ ని ప్రారంభించంటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు అన్నారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల టౌన్ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాచర్ల బాబు, అడవి రాముడు, చందు, నర్ల రాముడు దాసు చెన్నయ్య, దుర్గారావు, శ్రీను, కేశవ, శంకర్, నవీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు రూట్ లో ప్రత్యామ్నాయం గా ఒక ట్రిప్ ఎగస్ట్రా వేయాలి



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 15
ఏపీ లో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో ప్రతి రోజూ తిరిగే పట్లవీడు-ముటుకూరు బస్ లో ప్రయాణీకులు కిక్కిరిసి ఎక్కుతున్నారు. వీరిలో ఎక్కువ మంది మహిళా ప్రయాణీకులే ఉండటం విశేషం. దీంతో మగ ప్రయాణీకులు ప్రయాణం సాగించాలంటే ఇబ్బంది గా ఉంటుంది. కావున ఆర్టీసీ వారు ఈ టైం(ఉదయం 10.30ని.) లో ప్రత్యామ్నాయం గా రెండో బస్ వేయాలని ఆర్టీసీ వారిని కోరుతున్నారు.

# రైతులకు నాణ్యమైన తల్బర్ పట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్





లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 15
లక్కిరెడ్డి పల్లె వెలుగు ఆఫీస్ నుండి వచ్చిన నాణ్యమైన తల్బర్ పట్టలు తక్కువ ధరకే ప్రభుత్వ రాయితీతో రైతులకు అందించే కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి శెట్టి నాయక్ ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల రైతులకు చూసించాడు కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు అన్ని విధాల తోడు ఉంటుందని, రాయితీ విత్తనాలు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ ధ్యేయం అని తెలిపాడు
అనంతరం టిడిపి నాయకులతో కలిసి రైతులకు పట్టలను పంపిణీ చేసిన షఫీ నాయక్
ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు వెంకట్రామ రాజు,సంజీవ రాజు ,నాగమల్లయ నాయుడు, ఓబులేష్, మల్లి నాయుడు, నారా వీరభద్ర నాయుడు,బోనాల ధన తదితరులు పాల్గొన్నారు

# వైస్ ఛాన్సిలర్.. "డాక్టర్ కె ధనంజయ రావును".. ఘనంగా సన్మానించిన హార్ట్ కల్చర్ కుటుంబ సభ్యులు..!!

**- వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ ఉద్యోగులను.. అందరూ ఒక కుటుంబ సభ్యులమని, అన్ని కేటగిరి వాళ్లకు సమన్యాయం చేస్తానని భరోసా ఇవ్వడం..!**
**- ఆ మాట విన్న రాష్ట్ర కార్యవర్గం... వైస్ ఛాన్సలర్ కి, రాష్ట్ర కార్యవర్గం ఆప్యాయత... అనురాగముతో... ధన్యవాదాలు తెలపడం జరిగినది..!!**







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
డిసెంబర్ 16 జనసముద్రం న్యూస్
వై ఎస్ ఆర్ ఉద్యాన యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గా భాద్యతలు స్వీకరించిన డాక్టర్ కె.
ధనుంజయరావును కలిసి ఘనంగా సన్మానించిన భోధనేతర ఉద్యోగుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు షేక్ అహ్మద్ బాష ప్రధాన కార్యదర్శి యాళ్ల నాగేశ్వరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంతాజ్ బేగం,షేక్ మహమ్మద్ రఫీ, నారాయణస్వామి, కరీముల్లా మూర్తి, ఖాదర్ బాష తదితరులు. ఈ సందర్భంగా అనేకమంది బోధనేతర ఉద్యోగులను మరియు అప్కాస్ ఉద్యోగులను బదిలీలా పేరుతో వేదించారని,చిన్నచిన్నఅప్కాస్ఉద్యోగులనునిబంధనలకు వ్యతిరకంగా దూరప్రాంతాలకు బదిలీ చేసారని వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకోని వెళ్లారు. వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ ఉద్యోగులు అందరూ ఒక కుటుంబ సభ్యులని అందరికీ న్యాయం చెతనని హామీ ఇచ్చారని అధ్యక్షులు తెలిపారు. అందుకు రాష్ట్ర కార్యవర్గం వైస్ ఛాన్సలర్ కి ధన్యవాదములు తెలిపారు.

# రాయచోటిలో కోటి సంతకాల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ భగ్గుమన్న అన్నమయ్య జిల్లా ప్రజలు...







రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 16
మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం అన్నమయ్య జిల్లాలో మహోద్యమంగా మారింది. పేదల వైద్యవిద్య హక్కును కాపాడాలన్న సంకల్పంతో సాగిన ఈ ఉద్యమం రాయచోటి పట్టణాన్ని కదిలించింది.
అన్నమయ్య జిల్లా కేంద్రం నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల పత్రాల తరలింపు సందర్భంగా రాయచోటిలో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. జిల్లాలో సేకరించిన 3 లక్షల సంతకాల పత్రాలతో నింపిన వాహనం రాయచోటి చెక్‌పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు సాగిన ర్యాలీలో ప్రజాగ్రహం ప్రతిబింబించింది.

**స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రజలు**
యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన గళం వినిపించారు. ప్రజల హక్కైన వైద్యవిద్యను ప్రైవేటు బినామీలకు అప్పగించడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్యవిద్య ఉండాలి**
మెడికల్ కళాశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అధునాతన వైద్యసేవలు అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పిపిపి మోడల్ పేరుతో ప్రజా వైద్యంపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని నినదించారు.

**ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ నేతలు**
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ,పుంగనూరు నేతలు శ్రీనాథ రెడ్డి,అనూష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో భగ్గుమన్న గ్రూపు కక్షలు: రెండు వర్గాల ఘర్షణలో ఇద్దరికి గాయాలు





కృష్ణాజిల్లా, గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్
గన్నవరం నియోజకవర్గంలో, ముఖ్యంగా గన్నవరం మండలం మర్లపాలెం గ్రామంలో, రాజకీయ గ్రూపు కక్షలు తీవ్రమై ఘర్షణకు దారితీశాయి. గ్రామంలోని రెండు వర్గాల మధ్య జరిగిన గొడవల్లో కంభంపాటి శ్రీధర్, కంభంపాటి రామ్మోహన్రావు గాయపడ్డారు.

**ఘర్షణకు దారి తీసిన వైనం:**
గాయపడిన కంభంపాటి శ్రీధర్, రామ్మోహన్రావులు నిన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శకు వెళ్లిన సందర్భంగా గ్రామంలో కలిశారు. వంశీతో మాట్లాడిన కారణంగానే తమపై కక్ష పెంచుకున్న గ్రామానికి చెందిన సాయి, అతని తండ్రి తమపై దాడి చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**బాధితుల గోడు:**
తాము మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ (టిడిపి) లోనే కొనసాగుతున్నామని, వంశీ రెండుసార్లు పోటీ చేసినప్పుడు, యార్లగడ్డ వెంకట్రావు పోటీ చేసినప్పుడు కూడా టిడిపికి మద్దతుగా పనిచేశామని బాధితులు తెలిపారు.
అయితే,గ్రామంలో నాయకులు గ్రూపు రాజకీయాలు సృష్టించితమనుపార్టీలోకికలుపుకోవడంలేదనిఆరోపించారు ఈ గ్రూపు రాజకీయాల కారణంగానే గ్రామం రెండు వర్గాలుగా విభజించబడిందని బాధితులు పేర్కొన్నారు.

## గుంటూరు పరిపాలన కార్యాలయంలో జరిగిన మహాజన సభ సమావేశం





వెల్దుర్తి మండలం,
జనసముద్రంన్యూస్, డిసెంబర్ 15
గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ తెనాలి వారిచే 15.12.2025 అనగా సోమవారం గుంటూరు లోని బ్రాడీపేట లో గల పరిపాలన కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి మండలంలోని కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య పాల్గొన్నారు.

# .ప్రభుత్వభూమి ఆక్రమణల నేపథ్యంలోరెవిన్యూ అధికారులువిచారణ



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15
జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణల నేపథ్యంలో రెవిన్యూ అధికారులు విచారణ. గ్రామంలో రాళ్ళగుట్ట సుమారు 8 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి చేసి పొగాకు బ్యారెన్ లు కడుతున్న వైనం దాదాపు నిర్మాణాలు పూర్తి అయ్యే స్థాయికి వచ్చిన కూడా స్పందించని గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడైనా గుడిసెలు వేసుకుంటే క్షణాల్లో వాలిపోయే అధికారులు ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసి పొగాకు బ్యారెన్ లు కడుతుంటే ఏమి చేస్తున్నట్లు ఇదే భూమిని పాఠశాల నిర్మాణానికి అనుమతి అడిగితే పక్కన పడవేసిన అధికారులు.
భూమి ఆక్రమణల నేపథ్యంలో భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు గ్రామం లో గుసగుసలు
నగదు చేతులు మారడం తోనే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు...
ప్రభుత్వ భూమి ఆక్రమణల నేపథ్యంలో విచారణకు ఆదేశించిన జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ విచారణ. దీనిపై ఏమి చర్య తీసుకుంటారనేది వేచి చూడాలా అని గ్రామస్తులు

## పిన్నెల్లి బ్రదర్స్ ని జగన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయటం లేదు : రాజారత్నం




మాచర్ల పట్టణ టీడీపీ యువ నాయకులుచల్లా రాజా రత్నం

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 15
ఇటీవల జరిగిన వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు టీడీపీ నాయకుల జంట హత్యల కేసులో నిందితులైన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని అతని తమ్ముడు వెంకట్రామిరెడ్డి ని వైసీపీ పార్టీ నుండి జగన్ మోహన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయట్లేదు అని మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చల్లా రాజా రత్నం సోమవారం ప్రశ్నించటం జరిగింది.

# నేటి నుంచి శ్రీవారి తిరుప్పావై సేవలు.

**- 29 న గిరి ప్రదక్షిణ.**
**- 30 న ఉత్తరద్వార దర్శనం.**





జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా డిసెంబర్ 15 ద్వారకాతిరుమల.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం కారణంగా ఈనెల 16 నుంచి వచ్చే నెల జనవరి 14 వరకు శ్రీవారి సుప్రభాత సేవలు నిలిపివేసి దాని బదులు తిరుప్పావై సేవ జరుగుతుందని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి తెలిపారు.
నిత్యంఉదయంస్వామివారిగ్రామోత్సవంజరుగుతుందన్నారు.
ఈనెల 29 న గిరి ప్రదక్షిణను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆ రోజు అనగా సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు స్వామివారి తొలి మెట్లు మండపం దగ్గర ప్రారంభమై శేషాచలం కొండ చుట్టూ సుమారు 6 కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షణ జరుగుతుందని ఈవో తెలిపారు.
గిరి ప్రదక్షిణ అనంతరం భక్తులకు స్వామివారి నిజరూప దర్శనాన్ని కల్పిస్తామన్నారు.
ఈనెల 30 న మంగళవారం నాడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తామన్నారు.
ఈ సందర్భంగా రూ.100, రూ 200, రూ.500 ల ప్రత్యేక దర్శనం టికెట్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు.
ఈనెల 30 నుంచి వచ్చే 2026 వ సంవత్సరం జనవరి9వరకు అధ్యయనోత్సవాలను నిర్వహిస్తామని ఆయా రోజుల్లో సాయంత్రం వేళ ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు.
శ్రీ స్వామివారి గిరి ప్రదక్షణకు గోవింద మాలధారులు,భక్తులుఅధిక సంఖ్యలో తరలిరావాలని ఈవో కోరారు.

**భక్తుల గమనిక**
ముక్కోటి పర్వదినము సందర్భంగా రూ.500/- ప్రత్యేక దర్శన టిక్కెట్లను భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయడమైనది.
https://www.aptemples.org
వెబ్‌సైట్ ద్వారా లేదా మన మిత్ర వాట్సాప్ నెంబర్ 091 95523 00009 ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకోగలరు.
కావున భక్తులు ఈ ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈవో ఎన్.వి.సత్యనారాయణమూర్తి కోరారు.